www.prajasakti.com

ప్రజాశక్తి



ఆదివారం 31 మార్చి 2024

మాతా, శిశు మరణాల నివారణపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో అక్టోబర్ 2023 నుంచి జనవరి 2024 వరకు జరిగిన మాతా, శిశు మరణాలపై శనివారం జిల్లా స్థాయి సమీక్ష జరిగింది. ఈ సమీక్ష కలెక్టర్ ఎం హరినారాయణ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం పెంచలయ్య నిర్వహించారు. జిల్లాలో గత నాలుగు నెలల్లో జరిగిన మూడు మాతా మర ణాలు, 13 శిశు మరణాలు పై సమీక్ష చేశారు. సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, ఐసిడిఎస్ సిబ్బంది సిబ్బందితో మాత మరణాలు, శిశు మరణాలు సంభవించడానికి గల కారణాలను, అందించిన సేవలను, తీసుకున్న చర్యలపై సమీక్షించారు. డి సి హెచ్ డాక్టర్ రమేష్ నాథ్, జి జి హెచ్ గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి డాక్టర్ గీతా లక్ష్మి, జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ ఐ వి రామచంద్రరావు, పెడియాట్రిషన్ డాక్టర్ సింధు, డాక్టర్ శ్రీధర్, ఎఫ్ పిని నోడల్ ఆఫీసర్ డాక్టర్ దయాకర్, డిపిఎంఓ డాక్టర్ రమేష్, డాక్టర్ నవీన్, డిపిహెచ్ఎన్ఓ మంజుల ఉన్నారు.

టిడిపి అభ్యర్థుల తీరుపై గరం.. గరం..?

కావలిలో జనసమీకరణ లోపం - వింజమూరులో నిర్వహణ అస్తవ్యస్తం

తెలుగుదేశం పార్టీ నూతన నేతల తీరుపై ఆపార్టీ నేతలు, కార్యకర్తలు గుర్రుగా ఉన్నారు. సీనియర్లను కాదని కొత్త వ్యక్తులకు కావలి, ఉదయగిరి నియోజకవర్గాల్లో టిక్కెట్లు కేటాయిం చారు. సీనియర్ నేతలను కలుపుకుపోకుండా, ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రజాగళం సభలు విజయవంతంగా సాగుతున్నాయి. శు క్రవారం కావలి, వింజమూరులో జరిగిన రోడ్‌షో, బహిరంగసభలు ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోవడంతో నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ సంస్థల నిర్వహణ లోపం, జనసమీకరణపై దృష్టిపెట్టకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని అంచనా వేశారు. ఇటీవల చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశంలోనూ సరిగా పనిచేయని వ్యక్తుల టికెట్ మార్పు చేస్తామని చెప్పిన సంఘటనతో అనేక అనుమానాలు వస్తున్నాయి..

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి

తెలుగుదేశం పార్టీలో కార్పొరేట్ సంస్థల నిర్వహణ, కొత్త అభ్యర్థుల తీరుపట్ల ఆపార్టీ సీనియర్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమం నిర్వహించినా పక్కా ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తారనే పేరుంది. ఇటీవల నారా లోకేష్ నిర్వహించిన యువగళం, చంద్రబాబు సభలు విజయవంతంగా సాగాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన జిల్లాలో పర్యటించడానికి అవకాశం ఇచ్చారు. ఈనెల 27న నెల్లూరు నగరంలో రోడ్‌షో నిర్వహించడానికి అవకాశం ఇచ్చారు. నేతలు మళ్లీ నిర్వహిస్తామని చెప్పడంతో 29న కావలి, వింజమూరు పట్టణాల్లో సభల నిర్వహణకు అవకాశం కల్పించారు. కావలి పట్టణంలో 29న మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ ఏర్పాటు చేశారు.

కావలి బహిరంగసభలో జనం లేక వెలవెల పోతున్న దృశ్యం

చంద్రబాబునాయుడు హెలికాప్టర్లో 2.35 గంటలకే కావలి జెడిపి హైస్కూల్లో దిగారు. అక్కడ బస్సులో విశ్రాంతి తీసుకున్నారు. ఎన్టిఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేవలం వంద మంది మాత్రమే కనిపించారు. జనం లేకపోవడంతో చంద్రబాబునాయుడు ఎదురుచూడాల్సి వచ్చింది. సమయం లేకపోవడంతో ఆయన 4 గంటలకు సభా స్థలి వద్దకు వచ్చారు. ఆ సమయంలో కూడా వందల సంఖ్యలోనే ఉన్నారు. వేదిక వద్ద మాత్రం జనం కనిపించారు, ఆరేటిని వరకు ఖాళీగా దర్శనమిచ్చింది. స్థానిక అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి జనసమీకరణ లోపం కనిపించింది. ఇతర నేతలు పనిచేసేనట్లు కనిపించినా అది జనం రూపం కనిపించకపోవడం పట్ల నేతలు, కార్యకర్తల్లో ఆగ్రహం తెప్పించింది. కావలి చరిత్రలో చంద్రబాబునాయుడు సభ ఇంత దారుణంగా జరగలేదని జనం మాట్లాడుకున్నారు. నేతల మధ్య సమన్వయం లేకపోవడం, అభ్యర్థి అతి విశ్వాసం కారణంగానే కావలి సభ ఆశించిన స్థాయిలో జరగలేదని ఆపార్టీ నేతలే అంటున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన వింజమూరులో చంద్రబాబు నాయుడు రోడ్‌షో, బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 గంటలకు ప్రకటించగా రాత్రి 7 గంటలకు వచ్చారు. అప్పటి వరకు జనం రోడ్డుపై ఉన్నప్పటికీ నిర్వాహణ లోపం కనిపించింది. చంద్ర బాబు వచ్చి తన కాన్వాయ్‌లోని సఫారీ వాహనం ఎక్కి అభివాదం చేస్తూ వెళ్లిపో యారు. వాహనానికి కనీసం లైట్ లేకపోవడంతో ఆయన ఎవరికీ కనిపించలేదు. సుమారు రెండు గంటలు నిరీక్షించిన జనం నిరాశగా వెనుతిరిగారు. ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని రోడ్డుపై బహిరంగ సభ ఏర్పాటు చేశారు. అక్కడ కూడా సరిగా వినిపించలేదు. జనం వచ్చిన సద్వినియోగం చేసుకోకపోవడంతో నియోజకవర్గంలోని నలుమూలల నుండి వచ్చిన నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు రోడ్‌షో, బహిరంగసభల నిర్వహణ, కొత్త అభ్యర్థుల నిర్లక్ష్యం, నేతల మధ్య సమన్వయలోపం కారణంగా విజయవంతం కాలేదని ఆపార్టీనేత లంటున్నారు. ఇది కాకుండా కార్పొరేట్ సంస్థల సర్వేల ఆధారంగా లేకపోవడం కూడా కారణంగా చెబుతున్నారు. ఆపార్టీ ఇలాంటి విధానాలే కొనసాగిస్తే ఎన్నికల ప్రచారంలో ఇబ్బం దులు తప్పవని పార్టీ నేతల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఆ పార్టీ నేతలు భవిష్యత్తులో ఎలా వ్యవహరిస్తారో చూడాలి.

ఆశా వర్కర్ల నూతన కమిటీ

ఆశా వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు: రూరల్ కమిటీ ఆశావర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన అధ్యక్షురాలిగా సిరిత, కార్యదర్శిగా భువనేశ్వరి ఎన్నికయ్యారు. 21 మందితో కమిటీని ప్రకటించారు. శనివారం స్థానిక వేదాయపాళెం మస్తాన్ భవన్‌లో రూరల్, అర్బన్ ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ విస్తృత జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 8న విజయవాడ కార్యక్రమం అనంతరం మినిస్టర్స్, ప్రిన్సిపల్ సెక్రెటరీలతో జరిగిన చర్చల్లో ఆశావర్కర్లకు సంబంధించిన 9 డిమాండ్ల పరిష్కారానికి ఆమోదం తెలిపారన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, మెటర్నిటీ లీవులు, మెడికల్ లీవులు, పబ్లిక్ హాలిడేస్ ఇవ్వాలని, ఆశా వర్కర్స్ చనిపోతే వారి కుటుంబానికి ప్రమాద భీమా కింద రూ.10 లక్షలు, మట్టి ఖర్చులు అందజేయడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పని భద్రత కల్పించాలని, అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ హర్యానా రాష్ట్రంలో ఇస్తున్నట్టుగా రెండు లక్షలు అందజేయాలన్నారు. వెయిటేజ్ ఇచ్చి ప్రమోషన్ ఇవ్వాలన్నారు. నెల్లూరు రూరల్ అర్బన్ కమిటీని 21 మందితో ఏర్పాటు చేయడం జరిగింది బత్తల కృష్ణయ్య, జిల్లా ఎస్కె షాహినాబేగం, శ్రామిక మహిళా రూరల్ కన్వీనర్, ఆశా వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు సిరిత, భువనేశ్వరి, ఆసియా సుజాత, విజయ, రాణి ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ - 54వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ లౌకిక సమాజాన్ని కోరుకునే సిపిఎంను ఆదరించి మతోన్మాద బిజెపిని, ఆ పార్టీకి వంత పాడే పార్టీలకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఓటర్లకు పిలుపు నిచ్చారు. శనివారం ఆయన నగర నియోజకవర్గ పరిధిలోని 54వ డివిజన్ జనార్ధన్ రెడ్డి కాలనీలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలను కలుస్తూ రానున్న ఎన్నికల్లో సిపిఎంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మత విద్వేషాలని రెచ్చగొడుతూ, రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపితో ప్రత్యక్షంగా తెలుగుదేశం జనసేన, పరోక్షంగా వైసిపి పార్టీలు మద్దతు ఇస్తున్నా యన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలలో అభద్రతాభావం నెల కొందన్నారు. జనార్ధన్ రెడ్డి కాలనీలో పర్యటించే సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి ఆవేదన వ్యక్తం చేశారన్నారు. బిజెపి విద్వేష రాజకీయాలకు స్వస్తి పలకాలంటే రానున్న ఎన్నికల్లో వామపక్ష, కాంగ్రెస్ కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఎం పార్టీ అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు. మంచినీరు పారిశుద్ధ్యం డ్రైనేజీ దోమల సమస్యల కోసం పనిచేసినట్లు తెలిపారు. జనార్ధన్ రెడ్డి కాలనీ పెన్నా నదిలో ఉన్నప్పటికీ మంచినీటి సమస్య తీవ్రంగా ఉండడం పాలకుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అని అన్నారు. ప్రజల మధ్య తిరుగుతూ పనిచేసే సిపిఎం పార్టీని రానున్న ఎన్నికల్లో అధిక మెజారిటీతో ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ,కత్తి పద్మ, శాఖా కార్యదర్శులు షేక్ జాఫర్,నక్క వెంకటేశ్వర్లు, మల్లీశ్వరి స్థానిక నాయ కులు ఎస్.కె.ఎం బాబు, అల్లా బక్షు, ఆనంద్, శంక రయ్య, రామ్మోహన్, శ్రీకాంత్,కత్తి చిన్న ఉన్నారు.

సిపిఐ, కాంగ్రెస్ నాయకుల భేటి

ప్రజాశక్తి-కందుకూరు : సిపిఐ సీనియర్ నాయకులు రావుల వెంకయ్య , కందుకూరు సిపిఐ నాయకులు పోకూరి మాలకొండయ్య, ఇతర కమ్యూనిస్టు నాయకులను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నేతి మహేశ్వరరావు కలిశారు. ఇండియా కూటమి తరపున కందుకూరు అసెంబ్లీ నియోజక వర్గంలో ఎన్నికల ప్రణాళిక మీద చర్చ జరిగింది. కాంగ్రెస్, సిపిఐ ,సిపిఎంలతో పాటు అన్ని పౌర సమాజం తో కలిసిన ఇండియా కూటమి ఈ రెండు పార్టీలకు గట్టి పోటీ ఇవ్వబోతుందన్నారు. మోడీ నిరంకుశ పాలనను తరిమి కొట్టాలని సూచించారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు 32 వార్డుకు చెందిన న్యాయవాది ఉప్పుటూరి రాజేంద్రప్రసాద్ వైసిపికి రాజీనామా చేసి కందుకూరు నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. రా బోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావు విజయానికి కృషి చేస్తానని రాజేంద్రప్రసాద్ తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నాయకులు ఉన్నం వీరాస్వామి, గుర్రం మాల్యాద్రి, ముప్వా మల్లికార్జున ఉన్నారు.

గుడ్లూరు మండలం, మోచర్ల పంచాయతి లోని తెట్టు గ్రామానికి చెందిన బిసి కుటుంబాల వారు గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దసాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసిపిని వీడి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో శనివారం టిడిపిలో చేరారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కష్ణ నాయకులు యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కుందుర్తి రాంబాబు, తాళ్లపాలెం బాలకష్ణ, దార వెంకట్రావు, చిత్తారి మల్లికార్జున మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

జాలారావుకు సన్మానం

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలంలోని విద్యుత్ శాఖ పరిధిలో లైన్‌మెన్ గా పనిచేస్తున్న ఆర్.వి జాలారావుకు రాష్ట్రస్థాయిలో టాక్ ఆఫ్ వార్ క్రీడలో ప్రకాశం జిల్లాలో మొదటి బహుమతి కప్ సాధించి "బెస్ట్ ప్లేయర్" గా అవార్డు అందుకున్నట్టు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పువ్వాడి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక సబ్ స్టేషన్ లో సెక్షన్ పరిధిలో సిబ్బంది జాలరావు ను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. కందుకూరు ఈ ఈ ఏ.వీరయ్య ఎఈ శ్రీనివాసులు జాలా రావును అభినందించారు.

బాల భవిత కేంద్రం సేవలు భేష్..!

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని జిజిహెచ్ ఆవరణం, దిశా పోలీసు స్టేషన్ సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బాల భవిత కేంద్రం పేద పిల్లలకు సంజీవని వంటిదని, ఆ కేంద్ర సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పిలుపు నిచ్చారు. శనివారం జిజిహెచ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా గత ఏడాది 413 మంది పుట్టుకతో లోపాలు కలిగిన చిన్నారులను గుర్తించి, సేవలందిం చామన్నారు. ముఖ్యంగా న్యూరల్ ట్యూబ్ లోపం, డౌన్స్ సిండ్రోమ్, గ్రహణం మొర్రి (పెదవి చీలిక), అంగిట్లో చీలిక,వంకర పాదాలు, పుట్టుకతో వినికిడి లోపం, సంక్రమిత కంటి పొర, గుండె సంబంధీత వ్యాధులు, నాడీ సంబంధిత సమస్యలు, ఆటిజం, బుద్ధి మాధవ్యం, మానసిక ఎదుదల లేని వారికి ఈ కేంద్రంలో పూర్తిగా ఉచితంగా చికిత్సలు అందజేస్తామన్నారు. అడిషినల్ డిఎంఅండ్‌హెచ్ఓ ఖాదర్‌వలి, ప్రొగ్రాం ఆఫీసర్ ఎన్.వి.సుధీర్‌కుమార్, చిన్నపిల్లల వైద్యనిపుణులు సురేష్‌బాబు ఉన్నారు.

నెల్లూరులో ఐటి సెజ్ పెడతాం..

ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో నెల్లూరులో ఐటి సెజ్ ఏర్పాటుకు కృషి చేస్తామని, మౌలిక వసతులు కల్పించడం ద్వారా రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటి రంగం అభివృద్ధి సాధ్యపడుతుందని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. శనివారం నగరంలో ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్లో వైసిపి ఐటి విభాగం సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరులో సహజ వనరులైన నది, సముద్రం, కొండ ప్రాంతం ఉన్నాయని, వీటిని టూరిజం కింద అభివృద్ధి చేయడం ద్వారా హోటళ్ల అభివృద్ధి, మితగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటీ సంస్థల ఏర్పాటును ఆకర్షించ వచ్చన్నారు. హైదరాబాద్‌లో ఐటి రంగం అభివృద్ధికి మూల కారకుడు నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, అయితే తప్పుడు ప్రచారంతో ఆ ఘనత చంద్రబాబు తన ఖాతాలో వేసుకు న్నాడన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నంలో ఐటి రంగం అభివృద్ధి చేసేందుకు కీర్తిశేషులు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎంతగానో కృషి చేశారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు విశాఖలో ఐటి అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత జగన్మోహన్ రెడ్డి విశాఖలో ఐటి రంగ అభివృద్ధి చేశారన్నారు. జిల్లా అధ్యక్షుడు పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే వైసిపిని మరోమారు అధికారంలోకి తెచ్చేందుకు ఐటి విభాగం సభ్యులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఐటి విభాగం అధ్యక్షుడు వెంకటేశ్వరులు, పలు ప్రాంతాలకు చెందిన ఐటి విభాగం సభ్యులు పాల్గొన్నారు.

ఐటి మీటింగ్‌లో మాట్లాడుతోన్న ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి

జనసేన నేత ఖాజవలిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయసాయిరెడ్డి

టిడిపి నేతలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : టిడిపి నేతలు వైసిపిలో చేరారు. శనివారం నగరంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండలం నుంచి రాష్ట్ర టిడిపి రైతు సంఘం ఉపాధ్యక్షుడు రావూరి సుందరరామిరెడ్డి, అనంతసాగరం మండల టిడిపి కన్వీనర్, సడ్డా రవిచంద్రరెడ్డి, నెలూరు నగరం నుంచి జనసేన నాయకుడు ఎస్.కె ఖాజావలి, ఎఎస్‌పేటకు చెందిన జూనియర్ బాషాలు పార్టీలో చేరారు. ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి .ఆదాల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పూజిత ప్రచారం

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు పట్టణంలోని బాలాజీ నగర్, శ్రీనివాసపురం వీధి, యాదవ వీధి, పుట్టాయగుంటలో మంత్రి కాకాణి కుమార్తె పూజిత ప్రచారం చేశారు. శనివారం జరిగిన ప్రచారంలో ఆమె వెంట పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మల, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మండల వైకాపా నాయకులు మూలి సతీష్ కుమార్ రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, షేక్ అంజాద్, దాదిబత్తిన భాస్కర్ రెడ్డి, మొలబంటి శేఖర్ బాబు, లక్కాకుల ఆనందరావు ఉన్నారు.

అందరూ కలిసి పనిచేయండి..

ఉదయగిరిలో సమన్వయం కనిపించాలి - నేతలకు బాబు దిశానిర్దేశం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఉదయగిరి నియోజకవర్గంలో అందరూ కలిసి పనిచేయాలి. సురేష్ విజయం సాధించాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతలకు దిశానిర్దేశం చేశారు. కావలి, వింజమూరులో జరిగిన ప్రజాగళం అనంతరం వింజమూరులో ఆయన రాత్రి బస చేశారు. రాత్రి,ఉదయం నేతలతో ప్రత్యేకంగా భేటి అయ్యారు. ఉదయగిరి నేతలను ఆయన కలిశారు. ఉదయగిరిలో సమన్వయ లోపం కనిపిస్తోందని 2,3 తేదీల్లో నియోజకవర్గాల్లో నాలుగు మండలాలకు కలిసి ఒకరోజు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ప్రచారంలో దిగాలని ఆదేశించారు. ఎలాంటి విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసి పనిచేయాలన్నారు. చంద్రబాబునాయుడు వస్తున్నారని తెలిసినా మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది. ఆయన అనుచరులు కొద్ది మంది హడావుడి చేశారు. అనంతరం ఆయన ఇక్కడ నుంచి నాయుడుపేట హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు. జిల్లా నేతలకు ఆయనకు వీడ్కోలు పలికారు. మరోసారి జిల్లాకు వస్తానని నేతలకు చెప్పినట్లు తెలిసింది. నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటురి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్ ఆయనకు విడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

చంద్రబాబునాయుడుని వీడ్కోలు చెబుతోన్న నేతలు

చంద్రబాబు ఆరోపణలు విడ్డూరం

ఎంపి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు : అనేక కేసుల్లో మొదటి నిందితుడిగా (ఎ1)గా ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తనపై ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉందని నెల్లూరు పార్లమెంటు వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. కందుకూరు లో శనివారం జరిగిన నియోజకవర్గ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, శాసనసభ్యుడు మానుగుట మహీధర్ రెడ్డిల సంయుక్త కార్యక్రమంలో విజయ్‌సాయిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ పలు అవినీతి కేసుల్లో రెండో నిందితుడిగా ఉన్నాడని చంద్రబాబు నాయుడు తనపై అరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాను కొన్ని కేసుల్లో రెండో నిందితుడిగా ఉన్న విషయం నిజమే. చంద్రబాబు నాయుడు అనేక అవినీతి కేసుల్లో మొదటి నిందితుడుగా ఉన్నాడన్నారు. రెండో నిందితుడిగా వున్న తనపై ఎ1 నిందితుడిగా ఉన్న చంద్రబాబు అవినీతి ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. . అధికారంలో ఉన్న సమయంలో కోట్లాది రూపాయలు దోచుకున్న చంద్రబాబు నాయుడు ఆ డబ్బును విదేశాల్లో దాచిపెట్టడం ద్వారా మరింత దేశ ద్రోహానికి పాల్పడ్డాడని విజయ్ సాయి రెడ్డి ఆరోపించారు. శాసనమండలి సభ్యుల ఎన్నికల్లో మానుగుట మహీధర్ రెడ్డికి అవకాశం లభిస్తుందని భావిస్తున్నాననిచెప్పారు. శాసనసభ ఎన్నికల్లో టిక్కెట్లు లభించని వారందరికీ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మరో విధంగా న్యాయం చేస్తాడని తెలిపారు. బిజెపి తెలుగుదేశం పార్టీ పొత్తు వల్ల బడుగు బలహీన వర్గాల ప్రజలు అభద్రతాభావంతో ఉన్నారని విజయ్ సాయి రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి తో పాటు కందుకూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డికి స్వాగతం

నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డికి బుర్రా మధుసూదన్ యాదవ్ స్వాగతం పలికారు. కందుకూరు నియో జకవర్గ ఆత్మీయ సమావేశానికి విచ్చేస్తున్ననెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి విజయసాయి రెడ్డికి కందు కూరు వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తెట్టు బైపాస్ దగ్గర ఎదురేగి ఘన స్వాగతం పలికారు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దుశాలవతో పూల బొకేతో సత్కరించి స్వాగతం పలికారు. నాయకులు ఉన్నారు.

మహీధర్‌రెడ్డి బాటలో నడుస్తాం..

కందుకూరు నియోజకవర్గంలో మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పినట్టే తాము నడుచుకుంటామని నెల్లూరు పార్లమెంటు వైసిపి అభ్యర్థి విజయ్ సాయి రెడ్డి తెలిపారు. స్థానిక వెంగమాంబ ఫంక్షన్ హాలులో శాసన సభ్యుడు మానుగుంట మహీధర్ రెడ్డి అధ్యక్షతన పరిచ య కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతూ సామాజిక సమీకరణలో భాగంగా మానుగుంట మహీధర్ రెడ్డి కి పార్టీ టిక్కెట్టు జగన్మోహన్ రెడ్డి ఇవ్వలేకపోయారని చెప్పారు.ఆయన అనుమతి లేనిదే ఈ నియోజకవర్గంలో తాము తిరగటం వల్ల ప్రయోజనం ఉండదని ఆయన చెప్పారు. మహీధర్ రెడ్డి లాంటి గొప్ప నాయకుడు కందుకూరు కి ఉండటం చరిత్ర అన్నారు. రెడ్డి సామాజిక వర్గ ఓట్లు పెద్దగా లేకపోయినప్పటికీ ఇతరులను హక్కున చేర్చుకుని రాజకీయాలు నడిపారని చెప్పారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండాల్సిన అవసం ముందన్నారు. ఎన్నికల్లో తనను, బుర్రా మధుసూదన్ యాదవ్‌ను ఆదరించాలని కోరారు.మహీధ రెడ్డి మాట్లాడుతూ వైసిపి తరుపున పోటీచేసిన వారిని గెలిపిం చడానికి కషి చేయాలని చెప్పారు. తాను ప్రజాసేవలో ఉన్నప్పటికీ ఆర్థికంగా ఇబ్బం దులు ఉన్న కారణంగానే ఈ నిర్ణయం జరిగిందన్నారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, వైసీపీ నాయకులు జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎంపి విజయసాయిరెడ్డి

కందుకూరులో 'బుర్రా' ప్రచారం

ప్రజాశక్తి- కందుకూరు : గుడ్ మార్నింగ్ స్కంధపురి అంటూ కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రజలను కలుస్తున్నారు. శనివారం ఆయన రైతు బజార్ వద్ద వున్న ప్రజలను కలిశారు.సంక్షేమ పథకాలు అందాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : కందుకూరు నియోజవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తనయుడు బుర్రా వెంకట సాయి లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని ఆదరిం చాలని కోరారు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య,వైసీపీ మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,అన్నెబోయినపల్లి ఎంపిటిసి చంటి వైసిపి నాయకులు ఎందోటి పెద్దమాల్యాద్రి,చీమల శ్రీనివాసులు యాదవ్ ఉన్నారు.



లింగసముద్రం మండలంలో..

చంద్రబాబును కలిసిన రమేష్ - అనూష దంపతులు

ప్రజాశక్తి-లింగసముద్రం : మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీలోని జంపాల వారి పాలెం గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకులు తోపూరి రమేష్, అనూష దంపతులు శనివారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడిని కలిశారు .నెల్లూరు జిల్లా పర్యటన భాగంగా ఉద యగిరి నియోజ కవర్గం కి వచ్చిన సందర్భంగా వింజమూరులో ఉన్న చంద్రబా బును ఉదయగిరి నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ తో కలిసి చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు. అక్కడే ఉన్న కందుకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుని కలిశారు.

చంద్రబాబును కలిసిన అనూష

ప్రభుత్వాస్పత్రిలో కాన్పులు చేయించుకోవాలి

ప్రజాశక్తి ఉలవపాడు: ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వ్యాధులకు రక్త పరీక్షలు, గర్భిణులకు కాన్పులు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి వైద్యాధికారి డాక్టర్ ఐశ్వర్య పేర్కొన్నారు. వైద్యశాలలో అన్ని రకాల వైద్య పరికరాలతో రోగులకు మేలైన వైద్యంతో సులభతరంగా కాన్పులు చేయడం, తదితర వైద్య సేవలందిస్తున్నారన్నారు. మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యశాలలో గైనకాలజిస్ట్ డాక్టరు సుస్మిత, చిన్నపిల్లల వైద్యులు రత్న ప్రదీప్, ఎప్పుడు వైద్యశాలలో అందుబాటులో వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా మొదటి దశ నిర్మాణం పూర్తయింది. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలు అందజేస్తున్నారు. శనివారం కందుకూరు నివాసి సినీ కళాకారుడు ఇంటూరి మల్లికార్జునరావు భార్య శ్రీలక్ష్మి రూ 50,116లు విరాళాన్ని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు, సూరం వేణుగోపాల్ రెడ్డికి అందజేశారు.

మేకపాటి దంపతులతో బొల్లినేని భేటి

ప్రజాశక్తి-మర్రిపాడు

ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి దంపతులను మాజీ ఎంఎల్ఎ, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని రామారావు మర్రిపాడులోని స్వగృహంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు ఎంఎల్ఎ చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శాంతికుమారి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు.

నాయకులను కలిసిన ఎంఎల్ఎ 'ఆనం'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పలువురిని మర్యాదపూర్వకంగా కలిశారు. బార్ అసోసియేషన్ (లాయర్లు), క్లాత్ అసోసియేషన్స్, గోల్డ్ అండ్ సిల్వర్ అసోసియేషన్, ప్రొవిజన్స్ అసోసియేషన్స్, ఆయిల్ అండ్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్, వాసవి క్లబ్ అసోసియేషన్స్‌కు సంబంధించిన అధ్యక్షులను, మెంబెర్లను, వ్యాపారస్తులను, డిస్ట్రిబ్యూటర్లనును, నాయకులు తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు.

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఎగువపల్లి, యాకర్లపాడు, గుడిగుంట గ్రామాలలో సోమశిల ఎస్ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు నిర్భయంగా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మిలిటరీ పోలీసులు గ్రామాలలోని పురవీధుల్లో తిరిగి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.

భానుడు భగభగ

- రోడ్లపై కనబడని జనం - ఖాళీగా కనపడుతున్న రోడ్లు

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఈ ఏడాది భానుడి ప్రతాపం భగభగ అని కాస్తున్న ఎండలకు బయటకు రావాలంటే చిన్నపిల్లలు, వృద్ధులు అల్లాడి పోతున్నారు. శనివారం ఎండ ఎక్కువ కాయడంతో రోడ్లపై మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్మానుష్యంగా రోడ్లు కనబడ్డాయి. సుమారు 40 డిగ్రీలు ఎండ నమోదు అయినట్లు సమాచారం. కూలీనాలీ చేసుకునే రోజువారి కూలీల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. భానుడి ప్రభావం రోజువారి కూలీల మీద పడిందనే చెప్పొచ్చు. రెక్కాడితే గానీ డొక్కాడే పరిస్థితుల్లో ఉన్న కూలీలు ఎంత ఎండ ఉన్నా పనులకు వెళ్లి బతకాల్సిన వారి పరిస్థితి ఎలా ఉంటుందో అది వారికే తెలుసు. భానుడి ప్రభావం ఇలాగే కొనసాగితే తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బంది పడే పరిస్థితులు ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. కూలి పనులకు వెళ్లే కూలీలు, కార్మికులు పలు జాగ్రత్తలు తీసుకుంటూ నీరు ఎక్కువ తాగుతూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలియజేస్తున్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-అనంతసాగరం

నెల్లూరులో జిల్లా వైసిపి కార్యాలయంలో శనివారం వైసిపి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు రూరల్ వైసిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో జిల్లా టిడిపి, రైతుసంఘం అధ్యక్షులు, సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ రాపూరు సుందర రామిరెడ్డి, మండలం టిడిపి అధ్యక్షులు సద్ద రవీంద్రారెడ్డి, వైసిపి తీర్థం పుచ్చుకొని కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సుందరరామిరెడ్డి, సద్ద రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై వైసిపిలో చేరామని తెలిపారు.

టిడిపిలో వైస్ ఎంపిపి చేరిక

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరికలు ఉధృతమవుతున్నాయి. వైసీపీ నుంచి టీడీపీలోకి నాయకులు భారీగా చేరుతున్నారు. టీడీపీ నాయకులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పాటూరు బిట్-2 ఎంపీటీసీ,వైస్ ఎంపీపీ గండవరపు .సాయిలక్ష్మి, భర్త గండవరపు వెంకటరమణయ్య పార్టీలో చేరారు. వారికి ప్రశాంతిరెడ్డి టీడీపీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అదే విధంగా టీడీపీ నాయకులు శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన 8వ వార్డు మెంబర్ మానికాల శ్రీహరి టీడీపీలో చేరారు. వీరికి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తప్పకుండా సముచిత స్థానం ఉంటుందన్నారు. ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించారు.

శిక్షణ అంశాలపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు

పశు సంవర్ధక శాఖలో పశు సహాయకులుగా బాధ్యతలు స్వీకరించిన వారు ఈ పక్షం రోజుల పాటు శిక్షణలో నేర్చుకున్న అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. కోవూరులోని శాంతినగర్లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో పశు సహాయకులకు ముగింపు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సహాయకులు వారి వారి పరిధిలో ఉన్న పాడి రైతుల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మేలుజాతి పశు ఉత్పత్తిపై పాడి రైతులు చొరవ తీసుకునేలా వారిలో అవగా హన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన పశు సహాయకులు ఉన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక కోవూరులోని గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఓటు హక్కు వినియోగంపై సెల్ఫీ పాయింట్‌ను జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు పై అవగాహన కల్పించడానికి స్వీప్ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెల్ఫీ పాయింట్ మే11వ తేదీ వరకు ఉంటుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని కోవూరు నియోజక వర్గంలోని ప్రజలందరు వినియోగించు కోవాలని తెలియజేశారు. కోవూరులో మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో 18 సంవత్సరాల నుండి 21సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు తప్పనిసరి గా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో యువతీ యువకులు ఓటు హక్కు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకో వాలన్నారు. యువతీ యువకులు సెల్ఫీ పాయింట్లు వద్ద సెల్ఫీ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, స్వీప్ అధికారులు, గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

- ఆర్ఐఒ డాక్టర్ ఎ.శ్రీనివాసులు హెచ్చరిక

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపి ఇంటర్మీడియట్ విద్యా మండలి ఉత్తర్వుల మేరకు మార్చి 29వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించామని, ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి ఈ సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తే ఆయా కళాశాలలపై ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఒ) డాక్టర్ ఎ.శ్రీనివాసులు హెచ్చరించారు. వేసవి సెలవుల అనంతరం అన్ని జూనియర్ కళాశాలలు 2024- 25 విద్యా సంవత్సరానికి 1-6-24వ తేదీన పున:ప్రారంభించబడతాయని, ఈ సెలవుల్లో నీట్ , జెఇఇ, బ్రిడ్జ్ కోర్సుల పేరుతో కోచింగ్ కానీ, తరగతులు కానీ ఈ కళాశాలల్లో నిర్వహించకూడదన్నారు.

మార్చి 2024లో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన స్పాట్ వాల్యుయేషన్ 9వ తేదీ నుండి జరుగుతుం

మాట్లాడుతున్న ఆర్ఐఒ శ్రీనివాసులు

దని, ఎగ్జామినర్లుగా నియమింపబడిన లెక్చరర్లు అందరినీ తప్పనిసరిగా రిలీవ్ చేసి పంపాలని ప్రిన్సిపాళ్లను, కళాశాల యాజమాన్యాలను ఆయన ఆదేశించారు. రిలీవ్ చేయని ఎగ్జామినర్లకు రోజుకు రూ.1000 వంతున జరిమానా విధిస్తామన్నారు. సంబంధిత కళాశాలల ఆఫిలియేషన్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. ఇప్పటికి కూడా రిలీవ్ చేయని ఇంగ్లీషు, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ అధ్యాపకులను వెంటనే నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని కెఎసి కళాశాలలో జరుగుతున్న స్పాట్ వాల్యుయేషన్‌కు పంపాలని ప్రిన్సిపాళ్లను ఆయన ఆదేశించారు.

జిల్లాలోని కొన్ని కార్పొరేట్ ప్రయివేట్ కళాశాలల ప్రతినిధులు, 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం మోసపూరిత ప్రకటనలతో తల్లిదండ్రులను మభ్యపెడుతున్నట్లు, అడ్మిషన్లు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి అసత్య సమాచారంతో తల్లిదండ్రులు మోసపోయి తమ పిల్లల భవిష్యత్తును నాశనం చేయవద్దని తల్లిదండ్రులకు సూచించారు. జూన్ 1వ తేదీ నుండి ప్రారంభం కానున్న 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ బోర్డు ఎటువంటి అడ్మిషన్ షెడ్యూల్‌ను విడుదల చేయలేదన్నారు. దీనితో సంబంధం లేకుండా జరిగే అడ్మిషన్లకు బోర్డు బాధ్యత వహించదని తెలిపారు. జిల్లాలోని జూనియర్ కళాశాలలకు సంబంధించి ఏదైనా సమాచారం కావాల్సిన వారు, ఆర్ఐఒ కార్యాలయంలోని 0861-2320312 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నిత్య శ్రామికుడు, నిగర్వి, నిరంతర సేవాతత్పరుడు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నేటికీ సంవత్సరం కావడంతో శనివారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమం ప్రాంగణంలో కేక్ కట్ చేసి అన్నదాన ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంచి పరమేశ్వర్ రెడ్డిని, ఆయన అల్లుడు రెడ్డి అండ్ రెడ్డి గ్రూప్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో సేవా కార్యక్రమాలు చేపట్టడంతో ఎన్నడూ లేని అనుభూతి కలిగిందన్నారు. ఎదుటివారి కళ్ళల్లో ఆనందం కనిపించడం ఇంత గొప్పగా ఉంటుందా అని ఊహించలేదన్నారు. ఏదైనా సంకల్పం చేయాలని కల్పించిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. కొన్నికొన్ని సంఘటనలు జీవన విధానాన్ని ఆలోచనలను మార్చివేస్తుందని ఈ అన్నప్రసాద కార్యక్రమం

కేక్ కట్‌చేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

చూడడంతో తనకు అర్థమైందన్నారు. అవధూత వెంకయ్య స్వామి తనకు చెప్పిన మాట ఆకలి అయిన వాడికి అన్నం పెట్టు.. అంతకు మించిన దైవపూజ హోమాలు చేయనవసరం లేదని తెలిపినట్లు అన్నారు. నిరంతర ఉచిత అన్నదానంలో ఇప్పటివరకు 1,85,127మందికి భోజనం వసతి ఏర్పాటు చేశామన్నారు. హాస్పిటల్లోనే కాకుండా వివిధ ప్రాంతాలలో కూడా అన్నదాన కార్యక్రమంలో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడం వల్ల అంత్యక్రియల కోసం ఆర్థికసాయం 69కుటుంబాలకు రూ.6,90,000 ఇచ్చినట్లు తెలిపారు. ఆత్మకూరు ప్రజల కోసం నాలుగు సీజర్ బాక్సులు, కైలాస రథం ఏర్పాటు చేశామన్నారు. కైలాస రథం కోసం, ఫ్రీజర్లు ఉంచడం కోసం రూ.30లక్షల స్థలం కొని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- కావలి ఉమెన్స్ ఫోర్స్ డిమాండ్

ప్రజాశక్తి-కావలి

భీమిలి, కొమ్మాది చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ డిప్లొమా మొదటి సంవత్సరపు మైనర్ విద్యార్థినిపై అదే కాలేజీ బోధన సిబ్బంది, లైంగికంగా వేధిస్తూ, అభ్యంతరకరమైన ఫొటోలు తీసి, ట్రోలింగ్ చేస్తామని బెదిరించి ఆమె చావుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటన "రక్షించాల్సిన వారే భక్షించినట్లు" అయిందన్నారు. యువతను పెడదారి తొక్కకుండా నీతులు విలువలు నేర్పాల్సిన వారే పెడదోవ పట్టి, విలువలు బాధ్యతలు మరిచి, విద్యార్థిని చావుకు కారకులవడం ఉపాధ్యాయ వృత్తికే అవమానకరమన్నారు. చావుకు ముందు తండ్రికి విద్యార్థిని పెట్టిన మెస్సేజ్ కాలేజీలో లైంగిక దాడులు జరుగుతున్నాయనే దానికి సాక్షీ భూతమన్నారు. సిసి కెమెరాల్లో దృశ్యాలను బట్టి విద్యార్థిని కదలికలు విధితమైనాయన్నారు. 4వ అంతస్తు నుండి దూకిన విద్యార్థిని, చెట్టుకొమ్మను దాటి నేలపై పడినా, రక్తం కనబడకపోవడం వెనుక జరిగిన తతంగం పోలీసు దర్యాప్తులో తేల్చాలన్నారు. తనకేగాక మరెందరో విద్యార్థినులపై లైంగిక వేధింపులు వెలుగులోకి రావాలంటే తన చావే ఆడపిల్లలపై జరుగుతున్న వేధింపులు బయటకు తేవాలని బాధిత బాలిక తన మెసేజ్‌లో తండ్రికి తెలిపిందన్నారు. మైనర్ బాలికలను వేధిస్తున్న విషసంస్కృతి ఉన్న కొమ్మారి చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో వేధింపులకు పాల్పడి, విద్యార్థిని మరణానికి కారకులైన నిందితులను హత్యానేరం కింద అరెస్టు చేసి ఉరిశిక్ష పడేలా కేసు నమోదు చేయాలన్నారు. ఇలాంటి భ్రష్టు సంస్కృతి ఉన్న ఫ్యాకల్టీకి బుద్ధి వచ్చేలా చేయాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

లారీ డ్రైవర్‌కు ఎంఎల్ఎ టికెట్‌పై హర్షం

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ఒక సాధారణ లారీ టిప్పర్ డ్రైవర్‌కు ఎంఎల్ఎ టిక్కెట్ ఇచ్చిన చరిత్ర జగన్‌మోహన్ రెడ్డిది అని వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశం నిర్వహించిన వైసిపి నాయకులు పందిటి కామరాజు మాట్లాడారు. దళితులపై వివక్ష కలిగిన వ్యక్తి చంద్రబాబు నాయుడన్నారు. దళితులపై ఏమాత్రం చిత్తశుద్ధి లేని వ్యక్తి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. టిడిపి ఎప్పుడూ దళితులకు వ్యతిరేకమేనని తెలియజేశారు. వర్ల రామయ్యకు రాజ్యసభ ఇస్తానని మోసం చేశాడన్నారు. దళితులను ఎప్పుడూ అవహేళన చేస్తున్నది చంద్రబాబు నాయుడేనన్నారు. దళితులకు టిడిపిలో ఏరోజైనా ఏ ఒక్కరికైనా తగిన సముచిత స్థానం కల్పించిన దాఖలాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, పరుసు మాల్యాద్రి, గుడ్లూరు మాల్యాద్రి, నాయబ్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనతో ప్రజలు హర్షం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలనతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని, రాష్ట్ర ప్రజల అభిమానం చూరగొన్న జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా వైసిపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంట్ సమన్వయకర్త విజయసాయిరెడ్డి సమక్షంలో టిడిపికి చెందిన పలువురు నాయకులు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సమన్వయకర్త విజయసాయిరెడ్డి, నెల్లూరురూరల్ వైసిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపికి ఆకర్షితులై టిడిపితో పాటు ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి సాదరంగా ఆహ్వానిస్తున్నామని, జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలని, పార్టీలోకి వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగనన్న అందించిన సంక్షేమ

పార్టీలో చేరిన రాపూరు సుందరరామిరెడ్డి

సుపరిపాలనకు ప్రతిపక్ష పార్టీ నాయకులే అభిమానులుగా మారి, ఆయనవెంట నడిచేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలనతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని, సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో ప్రజల్లోకి వెళ్లి ధైర్యంగా ఓటు అడుగుతున్నామన్నారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని పార్టీ అధిష్టానం ప్రకటించినప్పటి నుండి పార్టీలో ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకుల చేరికలు రోజురోజుకు అధికమయ్యాయని తెలిపారు. రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు, మాజీ సోమశిల ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ రాపూరు సుందరరామిరెడ్డి, అనంతసాగరం మండల టిడిపి అధ్యక్షులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు సద్దా రవీంద్రారెడ్డి, నుడా మాజీ చైర్మన్ షేక్ ఖాజావలి, ఎఎస్‌పేట నుండి జునైద్ పాషాతో పాటు ఆత్మకూరు నియోజకవర్గం టూ వీలర్స్ అసోసియేషన్‌కు సంబంధించి డాక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో 150మంది పెద్దల సమక్షంలో పార్టీలో చేరారని వివరించారు. జగనన్న సంక్షేమపాలనలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందిందని, ప్రతీ గ్రామంలో అభివృద్ధి వైపు పయనిస్తోందన్నారు. ఇది కొనసాగించేందుకు ప్రతిఒక్కరూ తమవెంట నడుస్తారని, 40సంవత్సరాల పార్టీలో ఉండి వారి చూడని సంక్షేమాన్ని ఐదేళ్ల జగనన్న పాలనలో చూసి పార్టీపై ఆకర్షితులై చేరుతున్నారని తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని సారథ్యంలో నెల్లూరు మరింత అభివృద్ధి పథంలో తప్పక నడుస్తుందన్నారు. అర్ధరాత్రి తాయిలాలకు ఆశపడి పార్టీలు మారుతున్న వారికి, పార్టీ చేస్తున్న సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరుతున్న వారికి చాలా తేడా ఉందని, ప్రజలంతా ఇది గమనించి సంక్షేమాన్ని చేస్తున్న వారిని ఆదరించాలని కోరారు.

ప్రాథమిక అంశాలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు

ఇంజినీరింగ్ విద్యార్థులు తమ సబ్జెక్టులకు సంబంధించి ప్రాథమిక అంశాలపై దృష్టి సారించాలని ఆటో డెస్క్ ఫ్రైడ్ నెట్‌వర్క్ కంట్రీ లీడ్ కృష్ణ చతుర్వేది తెలిపారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 16వ వార్షికోత్సవ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఇంజినీరింగ్ విద్యార్థులు తన సాంకేతిక ప్రతిభను నిరూపకాత్మకంగా ప్రదర్శించాలని భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలన్నారు. దీంతో పాటు ఆంగ్ల భాషలోనే తమ ఆలోచనా ధోరణిని అలవరుచుకోవాలన్నారు. కొలాబిరేషన్ ప్రక్రియ ద్వారా ఉపాధి నైపుణ్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి సంపూర్ణమైన సమగ్రమైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సాంకేతిక సదస్సులు. వర్క్‌షాపులు, కాన్ఫరెన్స్‌లలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక నిపుణులతో సాంకేతిక చర్చలు మొదలైన కార్యక్రమాల్లో పాల్గొని తమ సాంకేతిక ప్రతిభను మరింత మెరుగుపరచుకోవాలని సూచించారు. కళాశాల కోశాధికారి వై.విజయ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల గత 16 సంవత్సరాలుగా స్థిరమైన ప్రతిభను సాధిస్తూ జిల్లాలో నేడు అగ్రస్థానంలో కొనసాగడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప కుమార్, తదితరులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డీన్‌తో పాటు విభాగాధిపతులు పాల్గొన్నారు.

సబ్‌జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి

స్థానిక సబ్ జైల్లో కావలి సీనియర్ సివిల్ జడ్జీ ఎం.శోభ ఆదేశాల మేరకు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కావలి మండల లోక్అదాలత్ లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్ నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఎం.మాలకొండారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అక్కడ ఉన్న ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలని, మార్పు రావాలని తెలిపారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ చినసుబ్బయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాల్లో ఉద్యోగులు పాల్గొంటే చర్యలు

ప్రజాశక్తి-అనంతసాగరం

ఎన్నికల నియమావళిలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు పార్టీల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని ఎంపిడిఒ తాజ్ మస్రూర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం మండల అధికారులతో, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి గురించి అధికారులకు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కోచింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని శాంతినికేతన్ హైస్కూల్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ కోచింగ్ క్లాసులు ప్రారంభించినట్లు కరస్పాండెంట్ గోలి ప్రభాకర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ట్రిబుల్ ఐటిలో పది సీట్లు సాధించిన ఏకైక పాఠశాల శాంతినికేతన్ అన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో పాలిటెక్నిక్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గత సంవత్సరంలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ టెస్ట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించామని వివరించారు.

ఎంఎల్ఎ సతీమణి ఆదిలక్ష్మితో ఎంపిపి శశిరేఖ

సమస్యలు పరిష్కరించాలని ఎంపిపి వినతి

ప్రజాశక్తి - అల్లూరు

మండలంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కావలి నియోజకవర్గ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మికి ఎంపిపి దర్శిగుంట శశిరేఖ విన్నవించారు. శనివారం ఎంపిపి శశిరేఖ జన్మదినం సందర్భంగా ఆదిలక్ష్మిని కలిసి మండలంలోని పలు సమస్యలపై చర్చించారు. సమస్యలను విన్న ఆదిలక్ష్మి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని హామీనిచ్చినట్లు ఎంపిపి శశిరేఖ తెలియజేశారు.

బిజీబిజీగా ప్రచారాలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడం.. పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరిశీలించుకొనేందుకు ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ఇంటింటి ప్రచారం చేయడంలో బిజీబిజీగా గడిపేస్తున్నారు. అభ్యర్థులే కాకుండా వారి కుటుంబ సభ్యులు సైతం ఎన్నికల ప్రచారంలో తలమునకలై ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు రకరకాల వ్యూహాలు, ప్రతి వ్యూహాలు పన్నుతూ ప్రచారం సాగిస్తున్నారు. కావలి, ఉదయగిరి నియోజకర్గాల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఉదయగిరి నియోజకవర్గంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఏడాది పొడవునా చదువు నిమిత్తం పాఠశాలలకు, కళాశాలలకు పరుగులు తీసిన 10వ తరగతి, ఇంటర్ చదివిన విద్యార్థులకు పరీక్షలు పూర్తి కావడంతో అప్పటి వరకు వారిలో దాగిఉన్న ఉత్సాహం..ఉల్లాసం ఒక్కసారిగా బహిర్గతం అయ్యాయి. శనివారం పది పరీక్షలు పూర్తి కావడంతో అప్పటి వరకు పుస్తకాల పురుగుల్లాగా ప్రతిరోజు చదువుకుంటూ ఎంతో మానసిక ఒత్తిడికి గురైన వారికి ఒక్కసారిగా ఉపసమనం పొంది ఆహ్లాదకరంగా గడిపేందుకు ఐస్‌క్రీం పార్లలవైపు, సాయంత్రం తల్లిదండ్రులతో కలిసి తమ అభిమాన నటుడు నటించిన సినిమాను చూసేందుకు సినిమాహాళ్లకు క్యూకట్టారు. మరికొంత మంది తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యానికి మెరుగులు దిద్దేందుకు క్రీడా మైదానాల వైపు నడవటం కనిపించింది. జిల్లా వ్యాప్తంగా ఏయే పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవో గుర్తించి ఆయా ప్రాంతాల్లో కేంద్ర బలగాలను సమన్వయం చేసుకొని జిల్లా పోలీసు యంత్రాంగం ఫ్లాగ్‌మార్చ్ చేస్తూ ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకొనేందుకు ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభ పరుచుకొనేందుకు మద్యం, నగదు పంపిణీ చేయడాన్ని నియంత్రించేందుకు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీసులు రాత్రి, పగలు అన్న తేడా లేకుండా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు పార్టీ టికెట్లు ఆశించి చివరకు పార్టీ అధిష్టానం నుంచి స్పందన రాకపోవడం, టికెట్ కేటాయించకపోవడంతో కొంతమంది నాయకులు పార్టీలు మారడంతోపాటు ఆ పార్టీ నుంచి టికెట్ పొంది బ్యాలెట్ పేపర్‌లో తమ పేరు ఉండే విధంగా వ్యవహరిస్తున్నారు. మరి కొంతమంది పార్టీ అధిష్టానం నుంచి పిలుపు రావడం.. పార్టీ నాయకుడి నుంచి స్పష్టమైన హామీలు రావడంతో పార్టీ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి గెలుపునకు తాను కృషి చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నారు. నాయకులు చేసే ప్రకటనలు కాగితాలకు మాత్రమే పరిమితం

వీక్షణం

అవుతాయా.. లేక అభ్యర్థి గెలుపుకోసం పనిచేస్తారా అన్నది ఎన్నికల ఫలితాలు వెల్లడి అయిన తరువాత అర్థం అవుతుంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండే విధంగా అన్ని విధాలైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా యంత్రాంగాన్ని కోరుతున్నారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వహించే సిబ్బందికి మూడు విడతల్లో శిక్షణా కార్యక్రమం నిర్వహించేందుకు రంగం సిద్ధం జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే రెండు విడతల్లో శిక్షణ కార్యక్రమం పూర్తి చేసి మూడవ విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు.

నాయకులకు ధన్యవాదాలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కావలి నియోజకవర్గ ప్రజలకు, టిడిపి - జనసేన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున విచ్చేసి టిడిపిపై విశేష అభిమానం చూపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించబోతుందన్నారు. నియోజకవర్గంలో ప్రజల ఆదరణ చూస్తుంటే టిడిపి విజయం కూడా ఖాయమని అర్థమైందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఎపి ప్రజలు చాలా కష్టాలు పడ్డారని, వ్యవస్థలో మార్పు, విధానాల్లో మార్పును ఎపి ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. యువత భవితకు కావాల్సిన నమ్మకం, భరోసా అని ఈ జగన్ రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేడన్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పులు పాలు చేశాడని, ఒకటో తేదీ నాటికి ఎవరికీ జీతాలు అందడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు అందుతాయన్నారు. పింఛనుదారులకు ప్రతినెలా ఒకటో తారీఖు నాటికి పెన్షన్ అందుతుందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ఇప్పటి వరకు 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారని, కూటమి అధికారంలోకి రాగానే కరెంటు ఛార్జీల పెంపు ఉండదని హామీ ఇస్తున్నామన్నారు. పేద వాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లు అధికారంలోకి వచ్చిన తరువాత తెరుస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నాసిరకం మద్యాన్ని నిర్మూలిస్తామన్నారు. గంజాయి, డ్రగ్స్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టే బాధ్యతను తెలుగు దేశం పార్టీ తీసుకుంటుందన్నారు. ఎన్నో సాగు, తాగునీటి ప్రాజెక్టులను టిడిపి ప్రారంభించిందని, ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ, విభజన తర్వాత 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. 2014 - 19లో టిడిపి హయాంలో సాగునీటి రంగానికి రూ.68వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. నీటి లభ్యత ఉంటేనే ఏ ప్రాంతంలో అయిన పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతాయన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతినెలా రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. మహిళలకు కలలకు రెక్కలు పథకం కింద వడ్డీలేని రుణాలు అందజేసి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికులకు అండగా నిలిచి వారికి న్యాయం చేస్తామన్నారు. వైసిపికి వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళమని దానిని కావలి పట్టణంలో దిగ్విజయం చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

చేజర్ల మండల కేంద్రంలోని జామియా మసీదులో చేజర్ల మండలం ముస్లిం సోదరులు నేటి సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ ముస్లిం సోదరులతో పాటు కార్యక్రమ నిర్వాహకులు సిరాజుద్దీన్, చేజర్ల గ్రామంలోని జామియా మసీద్ ముత్తవల్లిలు, షేక్ మస్తాన్, షేక్ మస్తాన్ సాహెబ్, మండల వైసిపి నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎంఎల్ఎను నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రోజంతా ఉపవాసం ఆచరించి సాయంత్రం ఇఫ్తార్ సమయానికి వారితో కలిసి తాను కూడా పాల్గొనడం ఆనందంగా ఉందని విక్రమ్‌రెడ్డి అన్నారు.



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో మండలం తెలుగు యువత అధ్యక్షులు చల్లా నర్సారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు నియోజకవర్గం గౌడసంఘం అధ్యక్షులు క్రోసూరు కామేశ్వరరావు, కొత్తపల్లి గ్రామానికి చెందిన యువకులు నాని, మురళి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా చల్లా నర్సారెడ్డి మాట్లాడుతూ టిడిపికి ఆకర్షితులై చేరినట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు ఖచ్చితంగా ముఖ్యమంత్రి అవుతారని, ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వివరించారు.

రాజకీయ పార్టీల అభ్యర్థులకు సువిధ యాప్ తో అనుమతులు

ప్రజాశక్తి-నెల్లూరు

2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారం కోసం అధికారుల నుంచి వేగంగా, ఎటువంటి వ్యయ ప్రయాసలు లేకుండా అనుమతులు పొందేందుకు భారత ఎన్ని కల సంఘం సువిధ సింగిల్ విండో యాప్‌ను ప్రవేశపెట్టింది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ర్యాలీలు, ఊరేగింపులు వంటివి నిర్వహించే పలు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల సంఘం అనుమతిని తీసుకునేం దుకు సువిధ యాప్‌ను వినియో గించు కోవచ్చు. అభ్యర్థులు 48 గంటలకు ముందు దరఖాస్తులు చేసుకుంటే, 24 గంటల్లోనే అధికారులు అనుమతులు జారీ చేస్తారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులు అనుమతుల కోసం సువిధ యాప్ సింగిల్ విండో పద్ధతిలో దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లో గాని అనుమతులను అధికారులు మంజూరు చేస్తున్నారు.మీటింగ్, ర్యాలీలు, వాహనాలు, తాత్కాలిక ఎలక్షన్ ఆఫీస్, లౌడ్ స్పీకర్, హెలికాప్టర్, హెలిప్యాడ్, డోర్ టు డోర్ ప్రచారం, డిస్ ప్లే బ్యానర్స్, ఫ్లాగ్స్, ఎయిర్ బెలూన్స్, హోర్డింగులు, బ్యానర్లు, వీడియో వ్యాన్ మొదలైన అనుమతులు పొందేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభతరంగా సువిధ పోర్టల్ లో దరఖాస్తు చేసుకునేలా ఇచ్చే ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించింది. అలాగే అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాల వద్దనే అనుమతి తీసుకునేందుకు వీలుగా కూడా సువిధ కౌంటర్ ను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ప్రచార అనుమతుల కోసం సువిధ ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తులు చేసుకుని వేగంగా అనుమతులు పొంది, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో అన్ని విధాల జిల్లా యంత్రాంగానికి సహకరించాలని అధికారులు కోరారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు కవాతు

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధబల గాలు(సిఐఎస్ఎఫ్), స్థానిక పోలీస్ అధికారులు సిబ్బందితో ఎస్పి డాక్టరు కె.తిరుమ లేశ్వరరెడ్డి కలిసి ఫ్లాగ్ మార్చ్(పోలీసు కవాతు) నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాటా ్లడుతూ ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ,ఓటర్లకు ధైర్యం, చైతన్యం తులను చేయుటకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నగరం లోని సంతపేట, రంగనాయకులపేట, గాంధీగిరి కాలనీ, వారధి సెంటర్, ఇసుక డొంక, అల్లూరు పరిధిలోని ఇసుక పల్లి, సాంబునిపాలెం, చంద్రబాబు నగర్, కొత్త కుర్రు, ఆదినారాయణ పురం, సోమశిల పరిధిలోని ఎగువపల్లి, ఆకర్ల పాడు, గుడిగుంట లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, తదితర ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని, ఓటర్లు ఎవరూ ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటే చర్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మాట్లాడుతున్న జిల్లా నోడల్ అధికారి,

ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా నోడల్ అధికారి, ఎంసిసి అండ్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి కన్నమ నాయుడు హెచ్చరించారు. శనివారం ఆయన ఎంపీడీఓ నారాయణరెడ్డితో కలసి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నం నాయుడు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రక్రియ ముగిసే వరకు సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలు ఉల్లంఘన జరగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కానీ, ఎన్నికలతో సంబందమున్న ఏ కార్యక్రమాలలో పాల్గొన రాదని స్పష్టం చేశారు. పాల్గొన్న వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఏపీఎం ముసునూరు శైలజ, వెలుగు శాఖ, సమగ్ర శిశు అభివృద్ధి పథక అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్టు, ఇందుకూరుపేట, వరిగొండ, పిహెచ్‌సి వైద్యాధికారులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టులో ఆకస్మిక తనిఖీ

చెక్‌పోస్టు వద్ద ఉన్న పోలీసులు

ప్రజాశక్తి-నెల్లూరు

రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత యుతంగా, స్వేచ్ఛాయుత వాతావ రణంలో నిర్వహిం చేందుకు ప్రజలందరూ సహకరించాలని ఎస్పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. అక్రమ రవాణా అరికట్టుట, ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా కెపి పోర్టు, మనుబోలు లోని ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం సిసి కెమోరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సరిహద్దు చెక్ పోస్టులు, ముఖ్య కూడళ్లలో వద్ద సంబంధిత పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు విస్తతంగా వాహన తనిఖీలు నిర్వహించి, ఎటువంటి అక్రమ రవాణా లేకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకున్నా మన్నారు. చెక్ పోస్టు లలో షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహిస్తున్నందున నిర్లక్ష్యం వహించకుండ అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని, తనిఖీ చేయవలసిన విధివిధానాలపై చెక్ పోస్టు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంసిసి రూ రూల్స్ ను అనుసరించి సదరు చెక్ పోస్ట్ ల వద్ద 24 గంటలు వాహనాల తనిఖీ చేయాలని, ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవ రైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించి నట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, (లేదా) టోల్ ఫ్రీ నంబర్ 112 లకు కాల్ చేసి, (లేదా) సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రజలకు సూచనలు చేశారు.

సదస్సును అడ్డుకోవడం దుర్మార్గం

ప్రజాశక్తి-నెల్లూరు

మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

గుంటూరు జిల్లా కేంద్రంలో శనివారం జరగాల్సిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని అడ్డుకోవడం సరికాదని శనివారం నెల్లూరు జిల్లా ప్రెస్ క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ, అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు మాదిగ, వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలక్షన్ కమిషన్ అమల్లో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. గతంలో 2019 ఎలక్షన్ లో వైఎస్ పార్టీకి మాదిగలు 63 శాతం పైన ఓట్లు వేసి అత్యధిక గెలిపించారని గెలిచిన నాటి నుంచి ఆరు నెలలు తిరగక ముందే ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని మాట్లాడడం అంటే మాదిగల నోరు నొక్కడమే నని ఆరోజు నుంచి ఈ రోజు వరకు మాదిగ కార్పొరేషన్ ఒక్క రూపాయి నిధులు వచ్చిన దాకాలు లేవని దళితులకు సంబంధించిన 27 పథకాలు రద్దు చేసి దళిత వర్గాలకు తీరని లోటని ఎవరో దళారుల్లో అడ్డుకుంటామంటే సభను ఆపడం దుర్మార్గమైన చర్య అని ఈ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పాలనలో దళితులకు స్వేచ్ఛా లేదని అర్థం అయిందని ఎక్కడ సభను ఆపారో అక్కడే అత్యధిక సంఖ్యలో జన సమీకరణతో సభ జరిపి తీరుతామ న్నారు.కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మంద పెంచలయ్య మాదిగ,గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, తాళ్ళూరి శేషయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ,ఎంఎస్పీ మహిళా ఇన్చార్జీ గేరా జానకి మాల,ఎంఎంఎస్ రాష్ట్ర నాయకులు గంగపట్ల లక్ష్మమ్మ మాదిగ, పల్లాల కుమారి,తలారి లక్ష్మీ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

వేషధారణలో చిన్నారులు

ఘనంగా స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికొన్నత పాఠశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవం జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని సరస్వతి దేవి పూజ, అక్షరాభ్యాస కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులంతా చక్కగా చదివి రాబోయే వార్షిక పరీక్షలలో చక్కని ప్రతిభను చూపాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన పాఠశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.వసంతలక్ష్మి, కె.హెప్సీ, విద్యుల్లత, బి.కృష్ణవేణి, బి. నాగరాజు, సునీజ పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

సోమిరెడ్డి కార్యాలయంలో శనివారం వెంకటాచలం మాజీ సర్పంచ్ మందల మోహన్, మాజీ వార్డు సభ్యులు చల్లా రమణయ్య, ఉప్పు వెంకయ్యలతో పాటు మరో 30 కుటుంబాలవారు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరందరికీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇద్దరు కలిసి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాధరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో అవినీతి అక్రమాలు తప్ప అభివృద్ధి లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రప్రసాద్, మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ పై జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యానికి, వైద్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం పెంచలయ్య మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో భాగంగా ప్రతి డాక్టరు, నర్సు, దంత వైద్యులకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఒక ప్రత్యేక ఐడి వస్తుందని, అలాగే వారి ఆసుపత్రిని కూడా నమోదు చేసుకోవాలని, దానికి కూడా ప్రత్యేకమైన ఐడి వస్తుందని, ఈ విధముగా నమోదు చేసుకోవడం వల్ల ఆ ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చు రోగుల యొక్క పూర్తి వివరములను అందులో నమోదు అవుతాయన్నారు. తదుపరి రెండో పర్యాయం ఆ రోగి తమ హాస్పటల్ వచ్చినప్పుడు ఆ వైద్యుని కి రోగి యొక్క పూర్తి వివరములు పరిశీలించుటకు ఎంతో ఉపయోగపడుతుందని, ఇది డిజిటల్ ఎకో సిస్టంలో భాగంగా దీన్ని కేంద్ర ప్రభుత్వము అభివద్ధి చేసిందన్నారు.

రానున్న రోజుల్లో ప్రజలకి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడంలో ఉపయోగ~పడుతుం దన్నారు. ప్రతి ఒక్కరు సహకరించి వారి ఆసుపత్రులను, వారి పేరులను ఇందులో నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఆయుష్మాన్ డిజిటల్ మిషన్ ని పవర్ పాయింట్ ప్రజెంట్ ద్వారా శ్రీ చరణ్ హాజరైన ప్రైవేటు ఆసుపత్రి వైద్యులకు వారి సిబ్బందికి సంపూర్ణంగా వివరించారు. రోగి యొక్క వివరములు వారి అనుమతి లేకుండా ఇంకొకరు ఎట్టి పరిస్థితుల్లోనూ చూడలేరని, వాటిని ఉపయోగించుకోలేరని తెలియజేయడమైనది. అలాగే రోగి ఒక హాస్పిటల్ నుంచి ఇంకో హాస్పిటల్ కి వెళ్ళినప్పుడు కూడా ఈ డేటాను ఆ రోగి అనుమతితో సదరు వైద్యుడు పరిశీలించి సత్వరం మెరుగైన చికిత్సను అందించుటకు వీలు అవుతుందన్నారు. ఈ సమావేశము లో డి ఎల్ ఏ టి ఓ డాక్టర్ ఖాదరవల్లి డీపీఎంఓ డాక్టర్ రమేష్, డాక్టర్ నవీన్, డాక్టర్ భాస్కర్ డిఎంఓ హుస్సేన్ అమ్మ డిప్యూటీ డెమో కనకరత్నం, ఎస్ ఓ సహన, ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.